క్లుప్తంగా

మాత్రల పంపిణీ సక్రమంగా చేపట్టాలి



జక్రాన్‌పల్లి: అసంక్రమిత వ్యాధి మాత్రల పంపిణీ సక్రమంగా చేపట్టాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ సిబ్బందికి సూచించారు. మండలంలోని తొర్లికొండలో శుక్రవారం అసంక్రమిత వ్యాధి మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆరోగ్య సేవలను గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, ఆరోగ్య కార్యకర్త జ్యోతి ఉన్నారు.

యుద్ధభేరికి తరలిరండి



నిజామాబాద్‌నాగారం: కోరుట్లలో ఈనెల 13న నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధ భేరి సభకు పద్మశాలీలు తరలి రావాలని పద్మ శాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి పిలుపునిచ్చారు. నగరంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత



ఖలీల్‌వాడి: నగరానికి చెందిన సిద్ధార్థ్ నీట్‌లో 17296 ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. సిద్ధార్థ్ తండ్రి గంగాధర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. కానీ అతడికి ఫీజు చెల్లించగలిగే స్థోమత లేకపోవడంతో శుక్రవారం వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర ఆర్థిక చేయూత అందించారు. సిద్ధార్థ్‌కు అడ్మిషన్ ఫీజు కోసం రూ.50వేలను ప్రభుత్వ వైద్య కళాశాల తరపున అందించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమోహన్‌రావు, డాక్టర్ సుధాకర్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధుసూదన్, నాగరాజు, గంగాధర్ ఉన్నారు.

కేటీఆర్ సభకు కూలీలను తెచ్చారు



ఖలీల్‌వాడి: కేటీఆర్ సభకు అడ్డా కూలీలను బీఆర్ఎస్ నేతలు తరలించారని నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సయ్యద్‌ఖైసర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనారిటీ ప్రాంతంలో అభివృద్ధి పనులను కేటీఆర్ ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఎంఐఎం, బీఆర్ఎస్‌లు కుమ్మక్కై మైనార్టీలకు చెందిన రుణాల జాబితాను తయారు చేశారని ఆరోపించారు. అర్హులకే రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. సర్దార్ నరేందర్‌సింగ్, ముస్సు తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారం



ఖలీల్‌వాడి: ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలోనే మహిళలకు అన్ని విధాలుగా గౌరవం దక్కిందన్నారు. ఓటుతో బుద్ధి చెప్పి కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలన్నారు. నాయకులు కల్లెడ గంగన్న, నర్సయ్య, అర్సపల్లి అశోక్, హరీష్, అతీక్, సాయిలు, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

రెంజల్‌లో రైతుల మహా ధర్నా

రెంజల్(బోధన్): రెంజల్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాధర్నా, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని బందల్ల, మాసపురం, గంగమ్మతల్లి, శివాలయం లింకు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతులు 45 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శుక్రవారం రైతులతో పాటు మహిళా రైతులు, రైతు కూలీలతో మహాధర్నా ఏర్పాటు చేశారు. అలాగే రోడ్డుపై వంటలు చేసి నిరసన వ్యక్తం చేశారు. బుర్రకథ ఎల్లప్ప కళాబృందం సభ్యులు రైతులకు మద్దతుగా పాటలు పాడారు.

ప్రభుత్వానికి కనువిప్పు కలగడంలేదు..

రోడ్ల కోసం రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కేకేసీ రాష్ట్ర ఇన్‌చార్జి కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు 20రోజుల్లో స్పందించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

- అర్సపల్లి డివిజన్‌లో వంగిపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని అర్సపల్లి డివిజన్ 15లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. అర్సపల్లి గ్రామంలో నుంచి బైపాస్‌కు వెళ్లేమార్గం మహాలక్ష్మి మాతా మందిరం పక్కన గల స్తంభాలు ఎప్పుడైనా కింద పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. అసలే వర్షాకాలం, వాన నీటికి భూమి మెత్తబడటంతో స్తంభాలు వంగిపోయాయి. గతంలో ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములు ఉండేవి. గ్రామం విస్తరించటంతో వ్యవసాయ భూములను ప్లాట్లుగా మారుస్తున్నారు. ఇక్కడ కూడా వెంచర్లు చేసేందుకు ఈ భూములలో వ్యవసాయ పనులు నిలిపివేశారు. దీంతో ఈ భూములు మైదానాలుగా మారటంతో యువకులు ఇక్కడ ఆటలు ఆడుకుంటున్నారు. గ్రామానికి చెందిన పశువులు మోతకు వస్తున్నాయి. గతకొద్ది నెలలుగా ఇక్కడ విద్యుత్ స్తంభాలు వంగిపోయిన విద్యుత్ అధికారులు పట్టించుకోవటంలేదు. ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



అర్సపల్లిలో వంగిపోయి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

స్తంభాలను సరిచేయాలి..



అర్సపల్లి శివారు మహాలక్ష్మీ మాతా మందిరం ప్రాంతంలో గత కొద్ది నెలలుగా విద్యుత్ స్తంభాలు వంగిపోయి ఉన్నాయి. దీంతో స్తంభాలు ఎప్పుడైనా కూలే అవకాశం ఉంది. ప్రమాదం జరుగక ముందే అధికారులు వాటిని సరిచేయాలి.

–సిర్ప కిరణ్, అర్సపల్లి

అధికారులు స్పందించాలి..



విద్యుత్ స్తంభాలు వంగి చాలా నెలలు అవుతున్నాయి. అయినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. స్తంభాలు కిందపడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగిన చర్యలు చేపట్టాలి.

–చీమల లింగం, రైతు, అర్సపల్లి

పేదల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ తండాలో నిలిచిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 2015లో పనులు ప్రారంభించగా, నేటికి పూర్తికావటంలేదన్నారు. ఎంపీపీ బానోత్ అనూష భర్త ప్రేమ్ నాయక్, పేదవారి నుంచి ఇళ్లు ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రూ. ఒక లక్ష కమీషన్ తీసుకున్నట్లు ఆరోపించారు. అనంతరం చక్రధర్‌నగర్ తండా, గొల్లగుట్టలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ పాల్గొన్నారు.



మల్కాపూర్ తండాలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

దళితుల హామీలను నెరవేర్చాలి



మేక, కల్లు, దప్పు వాయిద్యాలతో నిరసన తెలుపుతున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలోని దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని, వెంటనే హామీలను నెరవేర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో జాప్యంపై శుక్రవారం పార్టీ నాయకులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే వారికి ఓట్లతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్, నాయకులు సందీప్, కుమార స్వామి, సాయి, ఎడ్ల బాలకృష్ణ, సాయినాథ్ పవార్, గౌతమ్, విష్ణు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులు పాటించాలి

రుద్రూర్: వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు పాటించాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సూచించారు. మండలంలోని రాణంపల్లి గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పీఆర్ఏ (పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు గ్రామంలో వనరులు, నేలల రకాలు, జనాభా శాతం, గ్రామ సామాజిక పటం, పంట పొలాల సమస్యలపై చార్టులను ప్రదర్శించి రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్వేత, సర్పంచ్ రోజా పాల్గొన్నారు.

బోధన్ రూరల్ (బోధన్): మండలంలోని భవానీపేట గ్రామ పంచాయతీ ఆవరణలో జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థుల బృందం, రుద్రూర్ కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

సంక్షిప్తం

నడిపల్లిలో అనాథ పిల్లల సర్వే



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి జీపీ పరిధిలో శుక్రవారం కార్యదర్శి నిట్టు కిషన్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది అనాథ పిల్లల సర్వే చేపట్టారు. సేకరించిన అనాథల వివరాలు ఉన్నతాధికారులకు పంపనున్నట్లు కిషన్‌రావు తెలిపారు. కారోబర్లు సంతోష్, రాము, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ధర్పల్లి: మండల రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్పల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడంతోపాటు హెల్త్ కార్డులు ఇవ్వనుండటంతో సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు గంగాధర్, నిశాంత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్టు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తారకరామ నగర్‌లో శుక్రవారం రాత్రి పేకాటడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో మహేష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి వారిని పట్టుకుని, అరెస్టు చేశామన్నారు. వారి నుంచి రూ. 31,570, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

రైతు సదస్సుకు తరలిన నాయకులు



ఖలీల్‌వాడి: హైదరాబాదులో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర రైతు సదస్సుకు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల పాపన్న, జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య తదితరులు తరలి వెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ ఉన్నారు.

అయాచితం నటేశ్వర శర్మకు సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వ దాశరథి కృష్ణమాచార్యుల పురస్కారం అందుకున్న కవి డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మను శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ తెలుగు అధ్యయనశాఖ ఆధ్వర్యంలో అధ్యాపకులు సన్మానించారు. ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ కనకయ్య, విభాగాధిపతి ప్రొఫెసర్ లావణ్య, బీవోఎస్ చైర్మన్ త్రివేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సీహెచ్ లక్ష్మణ చక్రవర్తి, పరిశోధకులు, విద్యార్థులున్నారు.

పీఎం గ్రీవెన్స్‌సెల్ వినతికి స్పందన

ఖలీల్ వాడి: జిల్లాకు చెందిన మనోహర్‌రెడ్డి గత నెలలో పీఎం గ్రీవెన్ సెల్‌కు పంపిన వినతిపై అధికారులు స్పందించారు. ఎల్లోరా ఎక్స్‌ప్రెస్ రైలును వరంగల్ నుంచి మన్మాడ్ వరకు కొనసాగించాలని మనోహర్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ప్రధానమంత్రి గ్రీవెన్సెసెల్ అధికారులు మనోహర్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. ఈ రైలు ద్వారా పుణ్యక్షేత్రాల దర్శనంతోపాటు దక్షిణ భారతదేశంలోని 500 రైల్వే లకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన అధికారులకు తెలిపారు.

సమాచారం..

18న 'ఆదర్శ' ప్రవేశ పరీక్ష

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లకు ప్రవేశాల కోసం ఈ నెల 18న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పరీక్షకు నేరుగా హాజరు కావాలని తెలిపారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆర్మూర్ ఆశ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియామకం..

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్



నిజామాబాద్‌నాగారం: బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా విజయ్‌ని నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. ఈమేరు శుక్రవారం విజయ్‌కు ఆయన నియామకపత్రం అందజేశారు. బుస్స ఆంజనేయులు, కొయ్యాడ శంకర్, ధర్మనం దేవేందర్, లక్ష్మీనారాయణ రాజు, కోడూరు స్వామి, వెంకటేష్, సదానంద్, బగ్గలి అజయ్, పోశెట్టి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గౌడ సంఘం ఈసీ మెంబర్‌గా వెంకటనర్సాగౌడ్



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర గౌడ సంఘం హాస్టల్ (2023–26) కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నిజామాబాద్‌కు చెందిన పెట్రోలియం డీలర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు వెంకట్ నర్సాగౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్ ఆయనకు నియమాకపత్రాన్ని అందజేశారు. నేడు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో హైదరాబాద్‌లో సంఘం ప్రమాణా స్వీకారం జరుగనుందని నర్సాగౌడ్ తెలిపారు.

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని కొండాపూర్, గోప్యతండాల్లో పశువైద్య సిబ్బంది శుక్రవారం గేదెలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మాత్రలను వేశారు. పశువైద్యాధికారి బాబురావు, సర్పంచ్‌లు రమేష్, రాంచందర్, సిబ్బంది చంద్రశేఖర్, మమత పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలి



ఆర్మూర్‌టౌన్: కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలందరినీ క్రమబద్ధీకరించాలని జిల్లా కాంట్రాక్ట్ ఏఎన్ఎంల అధ్యక్షురాలు గంగజమున అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం ఆమె కాంటాక్ట్ ఏఎన్‌ఎంలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరీక్ష విధానం రద్దు చేసి కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు విజ్ఞప్తి చేశారు. ఏఎన్‌ఎంలు ప్రమీల, శ్యామల, అమృత, రాజవ్వ, రజిత పాల్గొన్నారు.

బోధన్ ఎమ్మెల్యేకు వినతి

బోధన్: తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, సెకండ్ ఏఎన్‌ఎంలు శుక్రవారం బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, గంగాధర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే 'మంచిప్ప' పనులు



మంచిప్పలో ప్రజలతో మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి

- మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి
- మంచిప్పలో 'గడపగడపకు కాంగ్రెస్'

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప ప్రాజెక్ట్ పనులు చేపడుతామని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మంచిప్పలో శుక్రవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టుల అంచనా వ్యయం పెంచారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్‌కు ఓటేయ్యాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు అరికెల రాజారెడ్డి, శ్రీనివాస్, ముత్యంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మహమూద్, వెంకట్రాం, మోహన్‌రెడ్డి, ఈసీ గంగారాం, భూపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

లలితా మహాయాగం ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని లలితాదేవి ఆలయంలో శుక్రవారం లోక కల్యాణం కోసం లలితా మహాయాగ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా వేద పండితులు గణపతి సహస్ర మోదక హవన, శత రుద్ర హోమం, లక్ష కుంకుమార్చన సహిత శ్రీ లలితా మహాయాగం నిర్వహించారు. లలితాదేవి ఆశ్రమ ధర్మాధికారి వేలేటి రాజేంధర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చనలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని దుబ్బా మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం స్థానిక మహిళా మండలి ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజగోపాల్ ఆచార్య భక్తులతో ప్రత్యేక పూజలు జరిపించారు. పండితులు శ్రీనివాస్ ఆచార్య, హరి, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి గడువు పొడిగించాలి

ఖలీల్‌వాడి: గృహలక్ష్మి గడువును పొడిగించాలని శుక్రవారం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు వినతిపత్రం అందజేశారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నగర నాయకులు దేరంగుల కృష్ణ, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మంత్రిని కలిసిన రాజేశ్వర్‌రావు



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన రాజేశ్వర్‌రావు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా ఆయన స్వీట్ తినిపించి సన్మానించారు. అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులు, బీఆర్ఎస్ఎల్పీ ఇన్‌చార్జి రమేష్‌రెడ్డి ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	56,147		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	80	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	40	పచ్చిమిర్చి	50	70
జిరకాయ	35	50	దోసకాయ	20	30
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40
స్క్రీన్-2 గద్దర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.00,4.20,7.30 10.40 -ఉస్తాద్(తెలుగు)-1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గద్దర్-2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30
స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
స్క్రీన్-3 ఓఎంజీ-2(హిందీ)-12.30 బ్రో(తెలుగు)-3.50 గదర్-2(హిందీ)- 6.45 10.20
స్క్రీన్-4 రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ(హిందీ)-12.05 ఓఎంజీ-2(హిందీ)-3.40,10.15 ఉస్తాద్(తెలుగు)7.00

దేవి బ్రో (తెలుగు)
నటరాజ్ భోళా శంకర్(తెలుగు)
లలితామహల్ భోళా శంకర్(తెలుగు)
విజయ్ జైలర్(తెలుగు)